## మజీద్‌పూర్‌ను ప్లాస్టిక్ రహితంగా చేయండి : కమిషనర్

**శామీర్‌పేట, అక్టోబరు 9, ప్రభాతవార్త :** మజీద్‌పూర్ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చటానికి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్లు ఏడు రోజుల పాటు ప్రత్యేక శిబిరంలో పాల్గొనటం అభినందనీయమని అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ కె.చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం మజీద్‌పూర్‌లో కళాశాల విద్యార్థినిలు ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామాభివృద్ధిలో ప్రతీ వలంటీర్ చురుకుగా పాల్గొనాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. దీనికి గ్రామ ప్రజలు కూడ వారికి సహకరించాలని ఆయన కోరారు. కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.చేతన, వైస్‌ప్రిన్సిపల్ అకాడమిక్ వైస్‌ప్రిన్సిపల్ డా.వి.స్రవంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.అనిత, పిడి డా. హైమావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

# తొలిరోజు మందకొడి

### కానరాని నామినేషన్ల సందడి - పలు చోట్ల కలెక్టర్ తనిఖీ





నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న డిపిఓ జయసుధ

**వికారాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** స్థానిక సంస్థలకు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జిల్లాలో తొలిరోజు మందకొడిగా సాగింది. బిసి రిజర్వేషన్లకు సంబంధించి అభ్యంతరాల నేపథ్యంలో ఈ వ్యవహారం కోర్టు విచారణలో ఉండటంతో ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలున్న రాజకీయ పక్షాలు నామినేషన్లకు సిద్ధం కాలేదు. ఈ నేపథ్యంలో గురువారం ఉమ్మడి జిల్లాలో ఎక్కడా నామినేషన్ల సందడి కనిపించలేదు. కొన్ని చోట్ల చాలా స్వల్పంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మరోవైపు ఎన్నికల అధికారులు నామినేషన్ల ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గురువారం మోమిన్ పేట్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి, ఎంపీటీసీ నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్ల ను ఆకస్మికంగా విచ్చేసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల సందర్భంగా రెండు విడతలుగా జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల ు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడతలో 11 మండలాల్లో జడ్పిటిసి, 115 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంపీటీసీ నామినేష న్లు వేసే క్రమంలో ఏవైనా సందేహాల ు నివృత్తి చేసుకునేందుకు సిబ్బందిని కూడా నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడతలో నిర్వహించే స్థానిక ఎన్నికలకు 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేష న్లు వేసేందుకు గడువు ఉందని ఆయన తెలిపారు. జెడ్పిసి, ఎంపిటిసి నామినేషన్ల రిటర్నింగ్ అధికారుల గదుల ు కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియ ను సందర్శించినప్పుడు మోమిన్‌పేట రిటర్నింగ్ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

**నామినేషన్ల ప్రక్రియ పరిశీలించిన డిపిఓ**

**ధారూరు, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ధారూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల ప్రక్రియ ు వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారిని (అదనపు జిల్లా ఎన్నికల అథారిటీ) డాక్టర్ జయసుధ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా ఒకటి జడ్పీటీసీ,12 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల కోసం నాలుగు ఎంపీటీసీ కౌంటర్లు, ఒకటి జడ్పిటిసి కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. సలహా సూచనలు ఇవ్వడం అనేది ప్రత్యేక అకౌంట్లో ఏర్పాటు చేయాలని ఎంపీవో షఫీ ఉల్లాఖాన్ కు సూచించారు. అవసరమైన అన్ని ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్లో నుంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పార్కింగ్ కార్యాలయానికి దూరంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. నామినేషన్ల పత్రాలు వ్యక్తిగత అభ్యర్థుల డిక్లరేషన్ పత్రాల ు ఎన్నికలకు సంబంధించిన ఎలక్షన్ కమిషన్ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఆమెతోపాటు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎఈ (జోనల్ ఆఫీసర్ ) సమీర్, సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ ఫహీం, ఆర్వో, ఏఆర్ ఓ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అనుకున్నదే అయింది






**స్థానిక సంస్థల ఎన్నికలపై నిజమైన అనుమానాలు**
**హైకోర్టు తీర్పుతో ఎన్నికల ప్రక్రియకు బ్రేక్**
**రిజర్వేషన్లు అమలు కష్టమన్న న్యాయ నిపుణులు**
**పూర్తిస్థాయిలో ప్రారంభం కాని టిక్కెట్ల కేటాయింపు ప్రక్రియ**
**గ్రామాల్లో ఎన్నికల కనిపించని కోలాహలం**
**నామినేషన్ల స్వీకరణ ప్రక్రియనూ షురూ చేసిన సర్కారు**

**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**

స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అమలుపై హైకోర్టు స్టే ఇచ్చింది. రెండు రోజులుగా వాదోపవాదాల అనంతరం నాలుగు వారాల లోగా కౌంటర్ వేసుకోవచ్చని ప్రభుత్వ తరపున న్యాయవాదులకు కోర్టు గడువు ఇచ్చింది. బీసీలకు 42 శాతం, ఇతర వర్గాలకు కలిపి 69 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశం లోపభూయిష్టంగా ఉందంటూ పేర్కొంది. కోర్టు తీసుకున్న నిర్ణయం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపించడంలేదు. మరో రెండు నెలల వరకు జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు వాయిదా పడుతున్నట్లు భావిస్తున్నారు. వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ స్థానం బీసీకి రిజర్వు కాగా 20 మండలాల్లో మెజార్టీ స్థానాలకు బీసీలకే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. నిన్న నోటిఫికేషన్ కూడా జారీ చేసి నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టింది. ఎన్నికల కోసం ప్రభుత్వయంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జడ్పీటీసీ, ఎంపీటీసీల పోలింగ్ అధికారులను నియమించింది.

జిల్లాలో ఓటర్ల సంఖ్య, పోలింగ్ కేంద్రాలను నిర్ణయించారు. అయితే, ఆరంభం నుంచే ఎన్నికలపై అనేక అనుమానాలు వ్యక్తమైనాయి. ఈ రిజర్వేషన్లు అమలు కష్టసాధ్యమని న్యాయ నిపుణులు చెప్పారు.

దాంతో గ్రామాల్లో ఎన్నికల కోలాహలం పెద్దగా కనిపించలేదు. రాజకీయ పార్టీలు జడ్పీటీసీ, ఎంపీటీసీల టిక్కెట్ల కేటాయింపు ప్రక్రియ కూడా ఇంకా ప్రారంభించలేదు.

తాజాగా కోర్టు స్టే కారణంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై అంతా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తుందా లేదా వేచి చూడాల్సిందే. మరోవైపు ప్రభుత్వ తొందరపాటు చర్యలతో బిసిలకు అన్యాయం జరిగిందని ఆ వర్గాలు మండిపడుతున్నాయి. ఇక తొలిరోజు నామినేషన్లు ఉమ్మడి జిల్లాలో మందకొడిగానే సాగాయి.

## నేటి నుంచి నామినేషన్లు రద్దు

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** స్థానిక ఎన్నికల నామినేషన్లు కోర్ట్ స్టేతో రద్దయ్యాయి. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల అధికారులు గరువారం నామినేషన్ ప్రక్రియను ప్రారంభిచారు. తొలి రోజు 8 స్థానాల్లో ఎంపీటీసీ అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేశారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 230 ఎంపీటీసీ స్థానాలకు 21 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి.



**(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)**

# ప్యాసెంజరు ప్రయాణం నరకం

దక్షిణ మధ్య విభాగం నడుపుతున్న రైళ్లలో పేద, మ ధ్యతరగతి ప్రయాణీకుల అవస్తలు రోజురోజుకు ఎక్కు వైనాయి. ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ ట్రైన్‌లలో జనరల్ బోగీలను తగ్గించిన దక్షిణమధ్య రైల్వేశాఖ తాజాగా పలు ప్యాసెంజరు రైళ్లలోనూ కోత విధించడం విమ ర్శలకు దారి తీస్తోంది. నిత్యం కాచిగూడ నుంచి వాడీ వెళ్లే ఫలక్‌నుమా ప్యాసెంజరు రైలు ప్రయాణీకుల పడు తున్న ఇబ్బందులను శాఖ విస్మరిస్తోందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 5.30 గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరే ఫలక్‌నుమా ప్యాసెంజరు సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు, కర్నాటకలోని సేడెం, చిత్తా పూర్ మీదుగా వాడీ వరకు నడుస్తుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి వికారాబాద్, తాండూరు, సేడెం వరకు రోజూ సుమారు 4 వేల మంది ప్రయా ణిస్తుం టారని ఓ అంచనా. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యో గులతో పాటు రైతులు కూరగాయలు, పండ్లు, పాలు కూడా రవాణా చేస్తున్నారు. దక్షిణమధ్య రైల్వే అధికా రులు దశాబ్దాలుగా ఫలక్‌నుమా ప్యాసెంజరు రైలు నడుపు తున్నారు. టిక్కెట్ ధర కూడా చాలా తక్కువగా ఉం టుంది. ఆర్టీసీ బస్సు ఛార్జీలతో పోల్చుకుంటే ప్యాసెంజరు రైలు టిక్కెట్ ధరలు ఆరు రెట్లు తక్కువగా ఉన్నాయి. రోజూ వారీ టిక్కెట్లే కాకుండా సీజన్ టిక్కెట్ పాసులతో రాకపోకలు సాగిస్తున్నారు. ఉదయం సికింద్రాబాద్ వైపు నుంచి సాయంత్రం బషీరాబాద్, తాండూరు వైపు నుంచి పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తున్నారు.

లోగడ వాడీ ప్యాసెంజరు రైలుకు 21 బోగీ లు ఉండటం వల్ల సౌకర్యవంతంగా ఉండేంది. గత మూడు నెలల క్రితం ఈ రైలు బోగీల సంఖ్య సగానికి కుదించారు. ప్రస్తుతం 12 బోగీలతోనే నడుపుతున్నారు. దానివల్ల మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు సీట్లు దొరకక అనేక అవస్తలు పడుతున్నారు. రైలు వేగంగా వెళుతున్నా సీట్లు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి బోగీలో నిలుచునే ప్రయాణిస్తున్నారు. ఇది నిత్యం తాము ఎదుర్కొంటున్న పరిస్థితి అంటూ వాపోతున్నారు.

బోగీల సంఖ్య పెంచాలని పలుమార్లు కోరినా ప్రయోజనం లేదని అంటున్నారు. ఈ ప్రాంత పార్లమెంటు సభ్యులు వాడీ ప్యాసెంజరు రైలు బోగీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కోరుతున్నారు. ఇదే మార్గంలో నడిచే కోణార్క్, రాయలసీమ, హు స్సేన్‌సాగర్, ఎల్‌టీటీ, హుబ్లీ, రాజ్‌కోట్ తదితర ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లలోనూ జనరల్ బోగీలు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. రైళ్లలో ఏసీ బోగీలు పెంచడం వల్ల పేద, మధ్యతరగతి ప్రయాణీకులు అనునిత్యం అవస్తలు పడుతున్నారు.



**ఫలక్‌నుమా ప్యాసెంజరు రైల్లో ఇరకాటం**
**21 బోగీలు నుంచి 12 బోగీలకు కుదింపు**
**మహిళలు, వృద్ధులు సీట్లు దొరకక అవస్తలు**
**హైదరాబాద్ నుంచి తాండూరు వరకు రోజూ 4 వేల మంది ప్రయాణం**
**సూపర్‌ఫాస్ట్ రైళ్లలోనూ జనరల్ బోగీలు లేక సతమతం**



### బస్సు చార్జీల బాదుడుపై భగ్గుమన్న గులాబీ దండు

**జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు.. అరెస్టులు**

3

# యమపురికి ద్వారాలు

**దోమ మండలంలో వర్షాలకు భారీగా దెబ్బతిన్న రహదారులు**
**నిత్యం దినదిన గండంగా రాకపోకలు**
**తరచు ప్రమాదాల బారిన పడుతున్నా పట్టించుకోని పాలకులు**

**దోమ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వరుస వర్షాలకు రోడ్లు ధ్వంసమై మృత్యుద్వారాలుగా మారాయి. ప్రయాణం నరకంగా మారుతోంది. అడుగడునా గుంత ల మయంతోపాటు కోతకు గురవడంతో వాహనచోదకులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. దారుణంగా ఉన్న రోడ్లకు కనీస మరమ్మతులు కూడా చేయటంలేదు. పాలెపల్లి నుండి అయినాపూర్ మార్గంలోని బిటి రోడ్డులో రాకపోకలు చేయాలంటే స్థానికులకు దినదినగండంగా ఉంది. దోమ నుండి లింగన్‌పల్లి వెళ్ళె మట్టి రోడ్డు గుంతలు బురదతో నిండిపోయింది. దోమ ప్రభుత్వ కళాశాల నుండి బోంపల్లి తాండాకు వెళ్ళె మట్టి రోడ్డు, అయినాపూర్ నుండి మల్లేపల్లికి వెళ్ళె బిటి రోడ్డు గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా మారాయి. బాస్పల్లి-గోడుగోనిపల్లి వాగుల దగ్గర రోడ్డు కోతకు గురవడంతో ప్రమాదం అంచున ప్రయాణాలు చేస్తున్నరు. ప్రయాణం జరుగుతుంది. దిర్సంపల్లి-అంతిరెడ్డిపల్లి గ్రామాల మధ్యన బిటి రోడ్డు కోతకు గురైంది. ఈ నేపథ్యంలో గురవారం నాడు దిర్సంపల్లి సబ్‌స్టేషన్‌కు వెళ్ళె ప్రభుత్వ విద్యుత్ వాహనం గుంతలో పడటంతో వాహనం నుజ్జునుజ్జు అయింది. రోడ్లకు ఇరువైపుల ఉన్న భూమి పక్క రైతులు ఆక్రమించటంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడి స్థానికులు తరచు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనం కనిపించక పోవడంతో వాహనాలు ఢీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించిన తెగిపోయిన రహదారులకు మరమ్మతులు చేయించాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. దీంతోపాటు రోడ్లకు ఇరువైపుల పెరిగిన చెట్లను వెంటనే తొలగించాలని కోరుతున్నారు.



దిర్సంపల్లి-అంతిరెడ్డిపల్లి మార్గంలో రోడ్డు కోత కారణంగా పల్టీ కొట్టిన ప్రభుత్వ విద్యుత్ వాహనం

## వివాహం చేయటంలేదని మంజీరలో దూకి ఆత్మహత్య

### శివంపేట గ్రామంలో యువకుడి అఘాయత్యం

**చౌటకూర్, అక్టోబరు 9(ప్రభాతవార్త):** మంజీర నది ప్రవాహంలో దూకి ఒకరు ఆత్మహత్యకు ప్పాల్పడిన సంఘటన పుల్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాలిలా ప్రకారం.... చౌటకూర్ మండలం శివంపేట గ్రామానికి చెందిన బుడోల్ల మల్లేశం (40) వివాహం ఎనిమిదేళ్ల క్రితం జరిగింది. కుటుంబ కలహాలతో భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో ఒంటరిగా జీవనం వెళ్లదీస్తున్నాడు. గత వారం రోజులుగా రెండవ వివాహం జరిపించాలంటూ తన సోదరుడు బుడ్లోల్ల మొగులయ్య, ఇతర స్నేహితులతో చెప్పుకున్నాడు. దీపావళి తర్వాత వివాహం జరిపించే విషయాన్ని ఆలోచిస్తామంటూ చెప్పినప్పటికీ వినకుండా మొండికేశాడు. అయితే, బుధవారం మధ్యాహ్నం ఇంటి నుండి వెళ్లిపోయి, రాత్రి 7.30 గంటలకు శివంపేట వం తెన వద్దకు చేరుకుని మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ అటు ఇటుగా తిరుగాడుతూ గ్రామస్తుల కంట పదాడు. శివంపేట కొత్త వంతెన వద్దకు వెళ్లి చెప్పులు, మొబైల్ ఫోన్, చేతి రుమాలు (కర్చిప్)ను వంతెనపై ఉంచి మంజీర నది ప్రవాహంలో దూకిగల్లంతయ్యాడు. భార్య పుట్టింటికి వెళ్లిపోవడం..మరో వివాహం చేయాలంటూ పట్టుబట్టాడు చివరకు జీవితంపై విరక్తి చెంది మంజీర నది ప్రవాహంలో దూకి ఆత్మహత్యకు పాల్పడి గల్లంతయ్యాడని మల్లేశం సోదరుడు మొగులయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ విశ్వజన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం విక్రయాల్లో లొల్లి

**ఎన్నికల కోడ్ ఉందంటూ ధరలు పెంపు**
**-రూ.40 నుంచి 80 రూపాయల అధికంగా వసూలు**

**ధారూరు, అక్టోబరు 9 ప్రభాతవార్త:** తాగేందుకు బుక్కెడు నీరు లేని గ్రామాలు ఉండొచ్చు, కానీ మందు దొరకని గ్రామాలు మాత్రం ఒక్కటి లేదు. గ్రామాల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతున్న గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొ ుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. ధారూర్ మండలంలో సుమారు అన్ని గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అ ుమతి పొందిన వైన్ షాపుల ుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో బెల్ట్ షాపులలో మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. 40 నుంచి 80 రూపాయలు అధికంగా అమ్ముకుంటున్నారు. ఎన్నికల కోడ్ ఉందని, తీసుకుంటే మీ ఇష్టం లేదంటే మద్యం దొరకదు అని యజమా నులు బెదిరిస్తున్నారు.ఎన్నికల కోడ్‌ను సాకు చేసుకొని బెల్ట్ షాప్ యజమా ు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు. అనేకమంది పేరుకే కిరణా దుకాణాలు నిర్వహిస్తూ, మిగతా 2లో

## 42 శాతం రిజర్వేషన్లు అంతా డ్రామా..


విలేకర్లతో మాట్లాడుతున్న సురేశ్

**దుద్యాల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందని బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బోగమోని సురేశ్ అన్నారు. గురువారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బీసీలకు రిజర్వేష ్ల కల్పిస్తానని ఆశ చూపి కోర్టులో కేసుకువేయించారని, బీసీల పట్ల నిబద్ధత లేదని వాపోయారు. బీసీల పట్ల ప్రభుత్వానికి ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి మోసం చేస్తున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, వెంటనే ఎన్నికలు నిర్వహించి గ్రామాల్లో పాలన సాగేల చూడాలని పేర్కొన్నారు.

## ఆమనగల్లులో భారీ వర్షం

**ఆమనగల్లు, అక్టోబరు 09, ప్రభాతవార్త :** ఆమనగల్ పట్టణంలో సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం దంచి కొట్టింది. దాదాపు గంటపాటు ఆగకుండా వాన కురిసింది. పోటెత్తిన వరదలతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయాయి. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షం తో జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరద ప్రవాహాలతో రోడ్లు, కుంటలు నీటితో నిండిపోయాయి. భారీ వర్షం మొదలు కాగానే విద్యుత్ అంతరాయం కలిగింది. ఈ సీజన్లో ఇంత పెద్ద వాన నమోదు కాలేదు.

## ధాన్యం నిల్వ గోదాం ఏర్పాటుకు స్థల పరిశీలన..


గోదాంను పరిశీలిస్తున్న అధికారులు

**దుద్యాల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి సమీపంలో ధాన్యం నిల్వ గోదాం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నహాలు చేస్తుంది. అందుకు సంబందిన స్థల పరిశీలిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ రిజినల్ మేనేజర్ వేణగోపాల్, మేనేజర్ విజయ్ కుమార్ లు తహసీల్దార్ కిషన్ తో కలిసి పరిశీలించారు. దుద్యాల్ నుండి లగచర్ల గ్రామానికి వెళ్లే మార్గంలో కృష్ణగిరి ప్రాంతంలో సర్వే నంబర్ 191లో 10 ఎకరాల భూమిని పరిశీలించారు. అందుకు సంబందించిన హద్దుల ు గుర్తించి గిడ్డంగుల సంస్థకు అప్పగించాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్ కుమార్, గిడ్డంగుల సంస్థ జిల్లా కార్యాలయ సిబ్బంది మహేశ్ తదితరులు ఉన్నారు.

## పాఠశాల నుంచి వెలువడుతున్న మురుగు నిర్మూలించాలి


వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

**దుద్యాల్, అక్టోబరు 09, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిల్ముల్ మైల్వార్ గ్రామంలో కొనసాగుతున్న కొడంగల్ మైనార్టీ గురుకుల పాఠశాల ుండి బయటకు వెలువడుతున్న మల మూత విసర్జనలు మరియు మురుగు నిర్మూలించాలంటు గురువారం గ్రామస్తులు పాఠశాల ప్రిన్సిపల్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా గురుకుల పాఠశాల నుండి మలమూత్ర విసర్జనలు రోడ్డుపై పారుతూ దుర్గంధం వ్యదజల్లు తున్నాయని వాపోయారు. పక్కనే ఉన్న శివాలయం ముందు మురుగు నీరు నిల్వ చేరి దుర్గంధం వ్యదజల్లడంతో భక్తులు దేవాలయంలో ఉండలేకపోతున్నారని వాపోయారు. ఇదే విషయమై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు ప్రజావాణితో పిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే పలు మార్లు పాఠశాల ప్రిన్సిపల్ కు విన్నపించిన పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ప్రధాన కూడలి అక్కడే ఉండడంతో గ్రామస్తులు, చుట్టుపక్కల తండా వాసులు కొడంగల్ వెళ్లడానికి ఇక్కడే వేచి ఉంటారన్నారు. దుర్వాసన కారణంగా ఎవ్వరు కూడ అక్కడ ఉండలేకపోతున్నమని ప్రయాణికులు సైతం ఆవేద వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే సమస్య ు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామస్తులు శివకుమార్, హన్మంతు, నవీన్ చారీ, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం


అంతిరెడ్డి గూడలో పోషణ మాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపర్వైజర్

**నందిగామ దుద్యాల్, అక్టోబరు 09, ప్రభాతవార్త:** నందిగామ మండలం జంగోనిగూడ గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో అంగన్ వాడి టీచర్స్ సోని ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందిగామ మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్షి ్మ బాయి హాజరై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇస్తున్న పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



డాక్టరేట్ అందుకుంటున్న ప్రొఫెసర్ ఇమామ్‌వలి

## ప్రొఫెసర్ ఇమామ్‌వలికి డాక్టరేట్

**ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** కేపీఆర్ఐటీ ప్రొఫెసర్ ఇమామ్‌వలి వైవాలో డాక్టరేట్‌ను పొందారు. గురువారం డైరక్టర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్ ఆయనకు డాక్టరేట్‌ను అందజేసి అభినందించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సహాయ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఇమామ్‌వలీ వైవాలో పరిశోధనలు చేసి తన పిహెచ్‌డిని విజయవంతంగా పూర్తి చేశారు. ఈసందర్భంగా డైరక్టర్‌తో పాటు వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్.శ్రీనాథ్‌కాశ్యప్, ఈసీఈ విభాగాధిపతి వై.విశ్వశ్రీ, అధ్యాపకులు ఆయనను అభినందించారు. విద్యారంగంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# పిక్నిక్ ప్రదేశంగా వెంకటగిరి


నిండుకుండలా తలపిస్తున్న అక్కమ్మ చెరువు

### ఆహ్లాదపరంగా అక్కమ్మ చెరువు
### ఉపాధి పొందుతున్న మత్స్యకారులు


చేపలను అమ్ముతూ ఉపాధి పొందుతున్న మత్స్యకారులు

**నందిగామ, అక్టోబరు 09, ప్రభాతవార్త :** చుట్టూ పచ్చని పంటపొలాలు, తూర్పున గంగను తలపించే అక్కమ్మ చెరువు, పక్కనే ఎత్తైన గుట్టలు , మధ్యన ఓంకార నాదాన్ని వినిపించే శివలింగం,అహ్లాదాన్ని తలపిస్తున్న నర్సప్పగూడ అక్కమ్మచెరువు పరిసర ప్రాంతాలు పిక్నిక్ ప్రదేశంగా విలసిల్లుతూ పర్యాటకులను ఆకట్టుకుంటుంది. చారిత్రాత్మక చరిత్ర కలిగిన అక్కమ్మ పరిసర ప్రాంతాలు ఆదరణ కరవై, అభివృద్ధికి నోచుకోక వేలవేల బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కమ్మ ఒడిలో జాలు వారుతున్న నీటితో చూపరులను కనువిందు చేస్తూనే మత్స్యకారులకు ఉపాధి అందించడం ఈ చెరువు ప్రాముఖ్యతను సంతరించుకుంది. చుట్టుపక్కల గ్రామాల భోజన ప్రియులకు రుచికరమైన చేపలను అందించడంలో పేరుగాంచింది. హాయిగా.. హుషారుగా.. షికారు చేద్దామా అన్నట్లు తలపించే ఈ ప్రదేశాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యేను, ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

## సర్వీస్‌రోడ్‌పై డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి


ఇంజనీర్ రమేశ్‌కు డ్రైనేజీ సమస్యను వివరిస్తున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** అవుషాపూర్‌లో జాతీయరహదారి సర్వీస్‌రోడ్డుపై వరదనీటి సమస్యను పరిష్కరించాలని మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి జాతీయ రహదారుల అధికారులను కోరారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో గురువారం జాతీయ రహదారుల ఇంజనీర్ రమేశ్, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేంధర్‌రెడ్డిలు, సిబ్బంది సర్వీస్‌రోడ్డుపై నిలిచిన డ్రైనేజీ నీటిని పరిశీలించారు. వర్షానికి రోడ్డుపైవరద నీరు నిలిచిపోయి వాహనాల రాకపోకలకు ఆటంకం కల్గుతుందని స్థానికులు రోడ్డు దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సుదర్శన్‌రెడ్డి తెలిపారు. బాక్స్ డ్రెయిన్‌ల నిర్మాణం ద్వారా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అధికారులకు పలు సార్లు విజ్ఞప్తి చేసినప్పటికి సరైన డ్రైనేజీ నిర్మాణం చేయకపోవడంతో వర్షపునీరు నిల్వఉండి పోతుందని ప్రయాణానికి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. అవుషాపూర్‌లో నిర్మించిన అండర్‌పాస్ కింద రహదారి సరైన వంపు లేకపోవడం వల్ల డ్రైనేజీ సౌకర్యం లేక నీరు నిలిచి ఉండి రహదారి దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. సర్వీస్ రోడ్డుపై బైక్ ప్రమాదాలు జరిగి గాయాలపాలవుతున్నారని సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు జిల్లాల రాజశేఖర్‌రెడ్డి, రమేశ్‌నాయుడు, బాలుయాదవ్, చీమల భానుయాదవ్, మచ్చేంధర్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్, చిల్కమారి మహేశ్, ప్రవీణ్, నరేశ్ తదితరులు ఉన్నారు.

# ఆశవర్కర్లతో ఆన్‌లైన్ పని చేయించవద్దు

**-వేధింపులను అరికట్టాలి..ఇప్పటి వరకు సర్వే చేసిన డబ్బులు చెల్లించాలి**
**-కలెక్టరేట్ వద్ద ఆశావర్కర్ల ధర్నా**


మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాను ఛాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేసిన నాయకులు, ఆశవర్కర్ల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఆశవర్కర్లతో ఆన్‌లైన్ పని చేయించవద్దని, అధికారుల,పై సిబ్బంది వేధింపులను అరికట్టాలని, ఇప్పటి వరకు చేసిన సర్వేలకు సంబంధించి డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని మేడ్చల్ జిల్లాకు చెందిన ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ఆశవర్కర్లు తమ సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాను కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా ఆశావర్కర్స్ యూనియన్ ఏ.హేమలత ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆన్‌లైన్ పని ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందుల, వేధింపులపై కలెక్టర్‌కు, డిఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేయటానికి ధర్నా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగ తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి, ఏ.హేమలత, జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణన్‌లు మాట్లాడుతూ ఆశవర్కర్లు విధుల నిర్వాహణలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఓపి డ్యూటీలో ఉండాల్సింది వైద్యులు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంల విధి అని, ఆశావర్కర్లు ఫీల్డ్‌లో వర్క్‌లో ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్, డిఎంఅండ్‌హెచ్‌ఓలు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని వారు గుర్తు చేశారు.సబ్‌సెంటర్ ఒపిలో రిజిష్టర్ చూస్తే అంత ఆశావర్కర్లు రాయటం జరుగుతుందన్నారు. రూల్ ప్రకారం ఎఎన్ఎం, డాక్టర్స్ రిజిష్టర్స్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇక నుంచి ఓపి డ్యూటీలు చేయకూడదని తీర్మాణం చేశామని వారు స్పష్టం చేశారు. ఎఎన్‌సి టార్గెట్ కోసం ఫేక్ రిపోర్టు రాసి ఇవ్వండి అని ఆధార్‌కార్డు, మొబైల్ నెంబర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బలవంతం చేస్తూ వేధింపులకు వారు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. ఫేక్ రిపోర్టులు రాస్తే ప్రజలు ఆశావర్కర్లను తిడుతున్నారని వారు అన్నారు. ఇక నాయకులు అయితే జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించా లనివారు కోరారు. ప్రభుత్వం వెంటనే ఆశావర్క ర్ల ప్రధాన సమస్యలను పరి ష్కరించాలని వారు డిమాం డ్ చేశారు. వారితో పాటు యూనియన్ జిల్లా నాయ కులు కోమలత, రాధా, జయ, వసంత, యాదమ్మ, కవిత, అనిత, సబియా, పలువురు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మద్యం విక్రయాల్లో లొల్లి

(మొదటి పేజీ తరువాయి)

లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్ లో పెట్టుకొని మరి విక్రయిస్తున్నారు. వైన్ షాప్ ల యజమా నులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్ల ు పంపించి సొమ్ము చేసుకుంటున్నారు. విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం మత్తులో ఇళ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### బాణాసంచాల దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం
**-ఈ నెల 15వరకు తుదిగడువు**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** దీపావళి నేపథ్యంలో బహిరంగ రోడ్లకిరువైపుల ఏర్పాటయ్యే బాణసంచాల దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ పేర్కొన్నారు. ఈ నెల 15వరకు సమర్పించేందుకు తుదిగడువు ఉందని వివరించారు. అయితే దర ఖాస్తుతోపాటు డివిజనల్ ఫైర్ అధికారి ఎన్‌ఓసి పత్రం, స్థలయజమాని అను మతి, జిహెచ్‌ఎంసి అనుమతి, గతేడాది లైసెన్స్, పొరుగువారి ఎన్‌ఓసి పత్రాలు, దుకాణం స్థలప్రింట్, రూ.600చలాన్‌తో దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. సంబంధిత పత్రాలు లేకుంటే స్వీకరించబడవని ఆయన తెలిపారు.

## సాంస్కృతికోత్సవానికి తెలుగురాష్ట్రాల విద్యార్థులకు ఆహ్వానం

**నాంపల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** జాతీయ బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తున్న పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య తెలిపారు. ఈమేరకు నవంబరు 23న హైదరా బాద్‌లో ఉభయ తెలుగురాష్ట్రాలకు సంబంధించిన 6నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. వివిధ రంగాల్లో రాష్ట్ర, జాతీయస్థాయిల్లో అద్భుతాలు సృష్టించి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్న బాల మేధావులు తమ అనుభవాలు పంచుకుని తోటి విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తారు. ఇందుకు సంబంధించి పోటీలు వివిధ అంశా లపై రెండురకాలుగా జరుగుతాయని చెన్నయ్య పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల నుండే వ్రాసి పోటీకి పంపవచ్చు. 2 పేజీలకు మించకుండా కథ, 20 పంక్తులకు మించకుండా వచన కవిత్వం, 5 పద్యాలకు మించకుండా పద్యకవిత పోటీకి రచనలు, చిత్రలేఖనం పోటీకి తమకిష్టమైన చిత్రాలుగీసి పంపవచ్చునని వివరించారు. అవి ఈ నెల 31లోగా తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, బొగ్గులకుంట, హైదరాబాద్-500 001 చిరునామాకు పంపాలని తెలిపారు. ఈబాలల సాంస్కృతికోత్సవంలో పాల్గొనగోరే బాలబాలికలు 96303727234 వాట్సాప్ నంబరుకు తమ పేరు, తరగతి, పాఠశాల, ఊరి పేరు తదితర వివరాలు పంపాలని చెప్పారు. పోటీల్లో పాల్గొనకపోయినా ప్రతినిధులుగా పాల్గొనదలచినవారు, పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 31వ తేదీలోగా వేరువేరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జె.చెన్నయ్య కోరారు.

## గవాయ్‌పై దాడి ప్రజాస్వామ్యంపై జరిగినట్లే

**-సిఆర్ఐ జాతీయ అధ్యక్షుడు డా.బాబురావు ఆరోపణ**

**సైఫాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై జరిగిన దాడి రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి. ఈదాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా సివిల్ రైట్స్ ఇనిషియేటివ్ ఇంటర్నేషనల్ (సిఆర్ఐ) జాతీయ అధ్యక్షుడు, విశ్రాంత ఐపిఎస్ అధికారి డా. బాబురావు కోరారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గవాయ్‌పై దాడిని ఖండిస్తూ ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈదాడి కేవలం భౌతిక మైనది మాత్రమే కాదని దేశంలో రోజురోజుకు న్యాయపాలన పట్ల పెరుగుతున ్న అసహనం, భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి జరుగుతున్న కుట్రలో భాగంగానే గవాయ్‌పై దాడిజరిగిందని ఆరోపించారు. గవాయ్ దళితుడైనందు వల్లనే దాడి జరిగిందని, రోజురోజుకు ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనార్టిలపై దాడులు జరుగుతున్నాయని, దేశాన్ని హిందూదేశంగా మార్చేందుకు ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలైన బిజెపి, బజరంగదళ్, విహెచ్‌పి తదితర సంస్థలు కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే చేస్తున్నాయని చెప్పారు. ఈ సభలో బిషప్ సంజయ్ ఆనంద్, కె.బి.శ్రీధర్, శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.




## గుంతల మూలంగా గోషామహల్‌లో డ్రైనేజీ సమస్య


గోషామహల్ స్టేడియంలో పనులను పరిశీలిస్తున్న జలమండలి అధికారులు

**గోషామహల్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** గోషామహల్ పోలీస్‌స్టేడియంలో నూతనంగా ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం కొరకు భూసారపరీక్షలకు తవ్వుతుండగా మురికినీటి పైపులైన్ పగిలిపోవడంతో గోషామహల్ పరిసర ప్రాంతాలల్లో డ్రైనేజీసమస్య ఉత్పన్నమైంది. దీంతో స్థానిక ప్రజలు జలమండలి అధికారులపై ఆగ్రహంవ్యక్తంచేశారు. ఈసమస్య తీరని పక్షంలో గొడేకబర్‌లోని జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చ రించడంతో డి.జి.ఎం శ్రీనివాస్‌రావు, మేనేజర్ గురునాథ్ తనసిబ్బందిని గోషా మహల్ గ్రౌండ్‌కు వెళ్లి పరిశీలించారు. కొత్తగా గ్రౌండ్‌లో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి కాంట్రాక్టర్ ప్రొక్లెన్లు పెట్టి సమాంతరంగా చేయడంతోపాటు,భూసార పరీక్షల కోసం మట్టిని సేకరిస్తున్నారు. గోషామహల్ పోలీస్ గ్రౌండ్ ఆనుకుని ఉన్న బస్తీ పైపులైన్లు గ్రౌండ్‌లోపలి నుంచి ఉండటం మూలంగా పనులుచేపట్టే సమయంలో పైపులైన్లు పగిలిపోయి పరిసరప్రాంతాలలో మురికినీరు రహదా రులపై పారుతుండటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేయడంతో పనులు జరుగుతున్న స్థలానికిచేరుకుని మరమ్మతులు చేయించారు. అంతకుముందు జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించడంతో విషయం తెలుసుకున్న గోషామహల్ ఎస్ఐలు శిరీష, అంతోథ్యయ పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అందెల శ్రీరాములు, తదితరులు

## బిజెపిలో చేరికల జోష్...

**- కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు : అందెల శ్రీరాములు**

**మహేశ్వరం, అక్టోబరు 09, ప్రభాతవార్త :** ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గొల్లూరు గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు యాదీష్. ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల నాయకులు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు సమక్షంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితుల్లో లేరని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇరు పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులందరూ కలిసికట్టుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష ్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల్ అధ్యక్షులు మాధవచారి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రఘుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మేకగూడలో బోరు బావి కేసింగ్ నుండి నీరు వస్తున్న దృశ్యం

## శాంతించు గంగమ్మ..
### బోరుబావి నుండి పొంగిపొర్లుతున్న నీరు

**నందిగామ, అక్టోబరు 09, ప్రభాతవార్త :** ఒకనాడు వర్షాలు లేక గుక్కెడు మంచినీళ్లు దొరకక సాగు, తాగునీటికి ఇబ్బందులు పడ్డ జనం వరుణుడు కరుణించడంతో వాగులు, వంకలు, కుంటలు, చెరువులు నుండి అలుగులు పారాయి. ప్రకృతి కన్నెర్రతో భారీ వర్షాలు కురిసి భూగర్భ జలం నిండి బోరు బావుల నుండి పైకి నీరు వచ్చి పొంగి పొర్లుతున్నాయి. రైతులు గంగమ్మకు పూజలు చేస్తూ శాంతించుమని మొరపెట్టుకుంటున్నారు. నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన రైతు బండారు రాజు ముదిరాజ్ వ్యవసాయ పొలంలో ఉన్న బోరుబావి కేసింగ్ పైపు నుండి వాటికంతటికి అవే పుష్కలంగా నీరు వస్తూ పొంగి పొంగిపొర్లడంతో రైతులు వణికిపోతున్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT. TELANGANA STATE.
ABR.NO: RA 97 OF 2025.

BETWEEN:
**M/s. Shriram Chits (India) Private Limited.**, Vikarabad Branch, Rep by its Manager cum GPA Holder ...**DISPUTANT**

AND

1. **Mr. Devanoor Venkatappa,** S/o. Devanoor Bimshappa, Aged about 40 Years, R/o. H.No: 4-51, Ekmai, Basheerbad, K.V. Ranga Reddy District, PIN: 501143, Occ: Agriculture.
2. **Mr. Mohammad Ismail,** S/o. Mohammed Kasim, Aged about 53 Years, R/o. H.No: 2-63, Agnoor Village, Yalal, K.V. Ranga Reddy District, Occ: Panchayath Secretary, O/o. Mandal Parishad Developmetnt, Tandur Mandal, Ranga Reddy Distrct,Telangana State.
3. **Mr. G. Ravinder,** S/o. Mogulaiah, Aged about 49 Years, R/o. H.No:2-2-37, Saipur, Tandur, PIN: 501141, Telangana State, Occ: Panchayath Secretary, EMP No: 1438761, O/o. Gram Panchayat, Antharam, Tandur Mandal, Ranga Reddy District.
4. **Mr. K. Naresh Kumar,** S/o. Narsimulu, Aged about 43 Years, R/o. H.No: 6-19, Ekmai Village, Basheerabad Mandal, Ranga Reddy District, PIN: 501143, Occ: Police Constable, EMP Code: 1415628, O/o. Government of Telangana Police, Vikarabad, Ranga Reddy District.
5. **Mr. Mala Ramulu,** S/o. Mala Ananthaiah, Aged about 38 Years, R/o. H.No: 2-84, Gotiga Khurd, Chinnagottiga, Basheerabad, K.V. Rana Reddy District, PIN: 501143, Occ: School Assistant, EMP Code: 2400676, Navalga, Ranga Reddy Distric,Telangana State. ....**Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 5,68,429-00** (Five lakh sixty eight thousand four hundred and twenty nine only) and the same is posted to Date: **04-11-2025** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator R.R. DISTRICT (WEST) IInd Floor, Sony Complex, Narayana College Building, Prashanth Nagar, I.E., Kukatpally, Hyderabad AT: RANGA REDDY (DIST), At 12-00 A.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, on that day the case will be heard and decided exparte.

(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)

**M. Shiva Shekar**
**M. Chandra Shekar**
**ADVOCATES**
H.NO:11-3-664/191, Parsigutta, SECUNDERABAD, PIN: 500061.

# బస్సు చార్జీల బాదుడుపై భగ్గుమన్న బిఆర్ఎస్


ఆమనగల్లులో ప్లేకార్డులు ప్రదర్శిస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

## ఆర్టిసి ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తున్నారు

**ఆమనగల్లు, అక్టోబరు09, ప్రభాతవార్త:** ఆర్టీసి బస్సు ఛార్జీలను నిరసిస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు చేపట్టిన బస్సుభవన్ ముట్టడికి తరలివెళుతున్న ఆమనగల్లు బిఆర్ఎస్ శ్రేణులను స్థానిక పోలీ సులు అడ్డుకున్నారు. పార్టీ మున్సిపాలిటి అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అధ్యక్షతన పలువురు నాయ కులు,కార్యకర్తలు బస్సులో వెళుతున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు రాజీవ్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళకారులు నినాదాలు చేశారు. నిరసనకారులు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ పోలీస్‌స్టేషన్‌కు బయలుదేరారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై పోలీసులు విడుదల చేశారు. ఈసందర్భంగా పత్యానాయక్ మాట్లాడుతూ ఆర్టీసి సంస్థను ప్రైవేటుపరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు ప్రజాపాలనలో ప్రజాదోపిడికి తెరతీసిందని ఘాటుగా విమర్శించారు. ఆర్టీసి బస్సు ఛార్జీలు పెంచితే పేదోడి జీవనవిధానంపై ప్రభావం చూపుతుందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచాలని పత్యానాయక్ సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ పేదోడి నడ్డి విరు స్తుందని విమర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, మాజీ సర్పంచ్ సోన శ్రీనునాయక్, మాజీ ఎంపిటిసి సరితపంతునాయక్, యూత్ వింగ్ అధ్యక్షులు వడ్డె వెంకటేశ్, లందం యాదయ్య, రమేశ్‌నాయక్, నాగిళ్ళ జగన్, వరికుప్పల గణేశ్, పంతునాయక్, భాస్కర్, గణేశ్‌నాయక్ తదితరులు ఉన్నారు.


బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

## ప్రజలపై పెను భారం తగ్గించాలి

**కొత్తూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ బస్సు ఛార్జీల పెంపుపై బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం. అధిష్టానం పిలుపుమేరకు గురువారం నిర్వహించనున్న చలో బస్సు భవన్ నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా కొత్తూరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న బిఆర్ఎస్ నేతలను పోలీసులు


బిఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై భారం మోపే విధంగా పాలన సాగిస్తోందని బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. బస్సు ఛార్జీల పెంపు నిర్ణయం సాధారణ ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు పెద్ద భారమవుతుందని వారు తెలిపారు. ప్రజల సౌకర్యం కంటే లాభాలను మాత్రమే దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజా వ్యయాలు తగ్గించాల్సిన సమయంలో చార్జీలు పెంచడం దారుణమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎదిరించేందుకు ఉద్యమాలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య, మాజీ మండల అధ్యక్షుడు యాదగిరి, కొత్తూరు మున్సిపల్ వైస్ ఛైర్మన్ డోలి రవి, మున్సిపల్ కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, నాయకులు గోపాల్ గౌడ్, జె శ్రీనివాస్ గౌడ్, గోపాల్ నాయక్, శ్రీరాములు యాదవ్, నరసింహ రెడ్డి, శ్రీధర్, లక్ష్మణ్, వి శ్రీనివాస్ మరియు టిఆర్ఎస్ నాయకులను అరెస్టు అయినవారిలో ఉన్నారు.

### పాలన చేతకాక అరెస్టులా..

**కేశంపేట అక్టోబర్ 9 ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని బిఆర్ఎస్ నేతలను ముందస్తుగా అరెస్టు చేసిన కేశంపేట పోలీసులు పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం చలో బస్ భవన్ కు బీఆర్ఎస్ పిలుపునిచ్చిన నేపథ్యంలో కేశంపేట మండలం నుంచి బస్ భవన్ కు బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,మాజీ కేశంపేట సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకర్ నవీన్ కుమార్, మాజీ కోప్షన్ మెంబర్ జమాల్ ఖాన్ లకు పోలీసులు అప్రమత్తం అయ్యి ముందస్తు చర్యల్లో భాగంగా అదుపులోకి తీసుకొని కేశంపేట పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని, ప్రజలపై పెంచిన బస్ చార్జీలు గుది బండగా మారయని, రైతులకు సకాలంలో యూరియా బస్తాలు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఏద్దేవా చేశారు.

**అరెస్టులు మాకేమీ కొత్త కాదు**

**జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు ,09 (ప్రభాతవార్త):** అరెస్టులు తమకు కొత్త కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫిజ్ అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ యుద్ధభేరి మోగించింది. బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు బస్ భవన్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపధ్యంలో పోలీసులు గురువారం బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ మాట్లాడుతూ ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్‌లు, టీ24 టికెట్ చార్జీలు పెంచిన ఆర్టీసీ మరోసారి టికెట్ చార్జీల పెంపుతో ప్రయాణికులపై భారం మోపిందని అన్నారు.. కనీస చార్జీపై 50 శాతం టికెట్ ధరలు పెరిగాయని. ఇప్పటి వరకు సిటీ బస్సు మొదటి స్టేజ్ ఫెయిర్ రూ.10 ఉంటే ఇప్పుడు రూ.5 పెంచుతూ రూ.15 చేసిందని తెలిసారు. ఇలా మొదటి మూడు స్టేజీలకు రూ.5 అదనంగా వసూలు చేస్తుందని, నాలుగో స్టేజ్ నుంచి ఉన్న కనీస చార్జీపై అదనంగా రూ.10 వసూలు చేస్తున్నారని పెర్కొన్నారు. మెట్రో డీలక్స్, ఈ మెట్రో, ఏసీ సర్వీసుల్లో కూడా మొదటి స్టేజీకి రూ.5 పెంపు, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనంగా పెంచారని అన్నారు. 8 కిలో మీటర్లు ప్రయాణం చేస్తే రూ.50 చెల్లించాల్సి వస్తుందని తెలిసారు. ఉచిత బస్సు మినహాయిస్తే టికెట్ తీసుకుంటూ సుమారు 8 లక్షల మంది ప్రయాణిస్తున్నారని అధికారులు చెబుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రయాణికులపై అధిక భారం మోపుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులపై భారం తగ్గించే విధంగ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే బీఆర్ఎస్ తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్, జబ్బార్,ఎ, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బాబురావు, మాజీ ఎంపిటిసి రాములు, మాజీ డిప్యూటీ సర్పంచ్ శేఖర్, మోతిలాల్ నాయక్, భాస్కర్ గౌడ్, మహిపాల్ రెడ్డి , మల్లేష్, సత్యం ముదిరాజ్, మోహనచారి, అంజయ్య,అమీర్, జాంగిర్, రవి నాయక్, వినోద్, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

### నందిగామలో...

**(నందిగామ అక్టోబర్ 9 (ప్రభాతవార్త):** పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునివ్వడంతో ముందస్తుగా నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో నందిగామలో బిఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు తిలోదకాలు ఇచ్చి బి ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. పెంచిన ఆర్టీసీ చార్జీలతో సామాన్యులపై మోయలేని భారం పడిందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని ధీమా వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పద్మారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రాంబాబు తదితరులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.


కొడంగల్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి


నందిగామలో బిఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు


పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

## అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి**

**కొడంగల్,అక్టోబరు 9ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్ని కల నేపథ్యంలో గురువారం కొడంగల్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివా సంలో కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్,దుద్యాల, కోస్గీ, గుండుమాల్, కొత్తపల్లి, మద్దూర్ తదితర మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థా నాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు సంభందించి ఒక్కో స్థానానికి నలుగురు చొప్పున అభ్యర్థుల జాబితాతో కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పోటీ అధికంగా ఉన్న స్థానాల్లో అభ్యర్థులను కూర్చోబెట్టి పార్టీ సూచించిన అభ్యర్థిని సమన్వయంతో గెలుపుకు కృషి చేయాలని సూచిం చారు. ఎలాంటి మనస్పర్ధలు లేకుండా అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. కాగా దౌల్తాబాద్ మండలానికి సంభందించి పలువురు నాయకుల మద్య ఇంచార్జ్ ఎదుటే తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకోవడం విశేషం. ఇదిలావుండగా మండలాల సమావేశం జర్గుతున్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు స్టే విధించిన విషయం తెలుసుకున్న తిరుపతిరెడ్డి సమావేశాన్ని మద్యలోనే ఆపివేసి హైద్రాబాద్‌కు తిరుగుప్రయాణమై య్యారు.కాగా స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని సీఎం నివాసం కార్యకర్తలు,నాయకులతో కిక్కిరిసింది.

# ఓటు చోరీపై కదంతొక్కిన కాంగ్రెస్

**- ఊరూరా సంతకాల సేకరణ**
**- ప్రభుత్వ విధానాలపై ప్రజాచైతన్యమే లక్ష్యం**
**పార్టీ నేత దేప భాస్కర్ రెడ్డి**

**మహేశ్వరం, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఏఐసిసి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొని ఊరురా తిరిగి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, గట్ల రవీంద్ర, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, దుబ్బాక శేఖర్, రాజు నాయక్, పగడాల ఎల్లయ్య, అక్బర్, కళ్యాణ్,సమద్, పటేల్, డాక్యార నాయక్,


సంతకాల సేకరణ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి

పెద్దపూర సైదులు, నబీ, అశోక్, సలీం, రఫీ,విజయ్, రేణుక, మాధవి, అరుణ, రమ, లావణ్య, మంజుల, ఈశ్వరి, రజిత, కవిత, సంతోషి.. మరియు డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే విద్యాసంవత్సరానికి ఎటిసి అందుబాటులోకి రావాలి

**- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 9 ప్రభాతవార్త :** కందుకూరు మండలంలోని పంజాగూడలోని ఏ.టీ.సీని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం పంజాగూడలో నూతనంగా నిర్మాణం చేయబడిన ఏ.టీ.సీ బిల్డింగ్‌ను భవనంలోని గదులను, మిషనరీ ఏర్పాటు చేసే హాల్‌లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడున్న ఇంచార్జ్ ప్రిన్సిపల్ వి.లక్ష్మణ్‌ను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులకు ఏ.టీ.సీ అందుబాటులో ఉండే విధంగా మిషనరీ, ఇతర పనులు పూర్తి చేసేటట్లు చూడాలని కలెక్టర్ ప్రిన్సిపల్‌కు సూచించారు. ఏ . టీ.సీ బిల్డింగ్ పనులు 95 శాతం పూర్తయినాయని ఇంకా మిషనరీ రావాల్సి ఉందని ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట కందుకూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో గోపాల్, ఏ . టీ.సి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కందుకూర్ మండల కేంద్రంలోని


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

ఎమ్మార్వో కార్యాలయంలో మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల నామినేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించి అక్కడ ఉన్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

## దేశ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది

**మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి**
**విద్యార్థులకు ఉన్నత విద్యామండలి చైర్మన్ పిలుపు**

**కీసర, అక్టోబరు9, ప్రభాతవార్త:** విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు.గురువారం నాగారం మున్సిపల్ పరిధిలోని బోగారం గ్రామంలో గల హోలీమేరీ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్‌టిఐ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశం ప్రస్తుతం యువతరంతో నిండి ఉన్నదని మన దేశ జనాభాలో 65 శాతం యువత ఉన్నారని అందులో 50 శాతానికి పైగా 25 సంవత్సరాలలోపు యువకులేనని వారే ఈ దేశానికి గొప్పవరమని అన్నారు.మన యువత మన దేశానికే కాక ప్రపంచానికి ఒక గొప్ప సాంకేతిక మానవ వనరుల ఉత్పత్తి కేంద్రంగా ఉందని అభిప్రాయపడ్డారు.మన దేశం ఒక సాధారణ స్థాయి నుండి ప్రపంచ మూడవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని చెప్పారు.ఆర్‌టిఐ అంటేనే మానవ హక్కులని దాని కోసం ప్రపంచం అంతా ఎంతో కాలంగా కృషి చేస్తే గాని మావన హక్కులు ఇవ్వబడలేదని పేర్కొన్నారు.యూనివర్సల్ డిక్లరేషన్ అండ్ హ్యూమన్ రైట్స్ 1948 అనే డాక్యుమెంట్ వీటి అన్నింటికి మూలమని,ఎన్‌జిఓస్ సివిల్ సొసైటి చేసిన కృషి వలన ఇండియాలో కూడా ఆర్‌టిఐ వచ్చిందని పేర్కొన్నారు.2005లో భారతదేశంలో చట్టంగా వచ్చిందని పేర్కొన్నారు.ఇగ్నోరెన్స్ ఆఫ్ లా,ఇగ్నోరెన్స్ ఆఫ్ కాన్‌స్టిట్యూషన్ అనే ఈ రెండు విషయాలు చాలా తప్పుగా పరిగణించాల్సిన విషయాలని పేర్కొన్నారు.సామాజిక ఆర్థిక,సాంస్కృతిక,రాజకీయ అంశాలు ఇందులో ముడిపడి ఉన్నాయని,85 పదాలతో నిర్మితమైన అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పీఠికని విద్యార్థులు ఖచ్చితంగా చదవాలని విద్యార్థులకు సూచించారు.ఫండమెంటల్ రైట్స్,డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ గురించి విద్యార్థులు తెలుసుకోవాలని ఆకాక్షించారు.ఓయు ప్రొఫెసర్ రవి తేజ మాట్లాడుతూ ఫార్మల్ ఎడ్యుకేషన్‌తో పాటు లీగల్ ఎడ్యుకేషన్ కూడా చాలా ముఖ్యమన్నారు.మనం ఏ వృత్తిలో ఉన్నా ఇంజనీర్లు,డాక్టర్లు,మేనేజ్‌మెంటు,నిపుణులు,లీడర్లు ఉద్యోగులు అందరూ తెలుసుకోవాల్సిన గొప్ప పరిజ్ఞానం ఆర్‌టిఐ అని తెలిపారు.విద్యార్థులను ఉద్దేశించి ఉత్సాహంగా ప్రసంగించారు.దేశ భక్తి పెంపొందించాలని,దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని అన్నారు.మాట,తూట రెండు చాలా జాగ్రత్తగా వాడాలని కత్తెరలా కాకుండా సూదిలా ఉండాలని అన్నారు.కళాశాల ఫౌండర్ చైర్మన్ అరమంద వరప్రసాద్‌రెడ్డి,సెక్రటరీ అరమంద విజయ శారదరెడ్డి,కళాశాల చైర్మన్ సిద్దార్ధరెడ్డి,ప్రిన్సిపల్ సుబ్రమణ్యం,ఆకడమిక్ డీన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మనశ్శాంతికోసం దైవచింతనను అలవర్చుకోవాలి

**శ్రీ తిరుమలనాథస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో మాజీఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**

**పూడూరు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని పెద్దఉమ్మెంతాల్ గ్రామంలో వెలసిన శ్రీతిరుమలనాథస్వామి వారి దేవాలయంలోగురువారం ప్రత్యేపూజలు ఘనంగా జరిగాయి.గుడి పున: నిర్మాణం సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దైవచింతనకోసం ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు.ప్రతినిత్యం వివిధ కార్యక్రమాల్లో నిమగ్నమై వత్తిడికి గురవుతున్న మానవజాతి మన:శాంతికోసం దైవచింతనను ఆలవర్చుకోవాలన్నారు.కాగా గత మూడు రోజులుగా ఆలయంలో గణపతిపూజ,పుణ్యా:వచనము, పంచగవ్యప్రాశన కార్యక్రమాలతోపాటు యజ్ఞ కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీసంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు.వివిధగ్రామాలకు చెందిన భజన మండలీలు పాలొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు


మండలం పెద్ద ఉమ్మెంతాల్ శ్రీతిరుమలనాథస్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు.దీంతో గ్రామంఅంతా శ్రీ తిరుమలనాథస్వామివారి నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మల్లేశం ,నాయకులు బుచ్చిరెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మాజీ వార్డుసభ్యుడితో పాటు మరికొందరు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# దోపిడీ కేసులో నిందితుల అరెస్ట్

**-హైదరాబాద్ ఐఆర్‌పి బి.ప్రవీణ్‌కుమార్**

**నాంపల్లి, అక్టోబరు 9, ప్రభాతవార్త:**

హైదరాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ దోపిడీ కేసులో ప్రమేయమున్న ఇద్దరు నిందితులను లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో ప్రభుత్వ, రైల్వేపోలీసులు అరెస్టు చేసినట్లు ఐఆర్‌పి హైదరాబాద్ బి.ప్రవీణ్‌కుమార్ మీడియా సమావేశంలో తెలిపారు. ఈమేరకు నేడు గురువారం ఉదయం 9గంటల ప్రాంతంలో బి.ప్రవీణ్‌కుమార్ తన సిబ్బంది జి.సాయికుమార్, ఎ.శ్రీనివాస్, షకీల్‌పాషా, ఐపిఎఫ్/ఆర్‌పిఎఫ్ తదితర సిబ్బందితో కలిసి లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో నేరస్థులు, అనుమానితుల కోసం సాధారణ తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారణలో నిందితుల వివరాలను వెల్లడించారు. నిందితుల్లో ఏ1 మైనోద్దీన్ షేక్, ఏ2 అజీమ్‌గౌస్ షేక్ ఇద్దరూ మహారాష్ట్ర రాష్ట్రం లాతూర్ నివాసులని తెలిపారు. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ 6వ తేదీ రాత్రి 11.30గంటలకు లింగంపల్లి రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నంబరు 2 చివరిలో ఒంటరిగా వస్తున్న ఒక వ్యక్తిని బెదిరించి, కొట్టి, అతని వద్దనున్న 10వేల రూపాయల విలువైన పోకో మొబైల్, 300 రూపాయల నగదును దోచుకొని పారిపోయారని చెప్పారు. వీరు ఈరోజు ఉదయం 11.10గంటలకు లింగంపల్లి రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం నంబరు 1 వద్ద వేచివుండా పోలీసులు వారిని పట్టుకున్నారు. ఐఆర్‌పి హైదరాబాద్ ఇద్దరు సాక్షుల సమక్షంలో కేసు నమోదుచేసి అతని వద్దనుండి



నిందితులను చూపిస్తున్న బి.ప్రవీణ్‌కుమార్, జి.సాయికుమార్, ఎ.శ్రీనివాస్, షకీల్‌పాషా, తదితరులు

దొంగిలించిన 10వేల పోకో మొబైల్, 300 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. సికిందరాబాద్ రైల్వేస్ పోలీస్ సూపరింటెండెంట్ చందనదీప్తి ఐపిఎస్, డిఎస్‌ఆర్పీ సికిందరాబాద్ అర్బన్ ఎస్.ఎన్.జావేద్ పర్యవేక్షణలో బి.ప్రవీణ్‌కుమార్, రవి, వారి సిబ్బంది సహ కారంతో నిందితులను అరెస్టు చేశారు. రైల్వేస్-రోడ్‌సేఫ్టీ హైదరాబాద్, తెలంగాణ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కె.రమేష్‌నాయుడు, ఆర్పీఎస్ హైదరాబాద్ అధికారులు, సిబ్బందిని అభినందించి వారికి తగిన రివార్డులు అందజేయబడతాయని తెలిపారు.

టెక్నీషన్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం


## టారో టెక్సమో మోటార్లపై టెక్నీషియన్లకు అవగాహన సదస్సు

**కేశంపేట అక్టోబర్ 9 ప్రభాతవార్త:** కేశంపేట మండల కేంద్రంలోని ఎస్ ఆర్ కె కన్వెన్షన్ హాల్లో గురువారం మండల పరిధిలోని సబ్మెర్సిబుల్ పంపుసెట్ల టెక్నీషియన్లకు కేశంపేట టారో సబ్మెర్సిబుల్ డీలర్ బాలరాజ్ ఆధ్వర్యంలో రోటో సబ్మెర్సిబుల్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. రోటో మోటర్ హైదరాబాద్ బ్రాంచ్ మేనేజర్ మహేష్ మాట్లాడుతూ టారో మోటార్స్ ప్రపంచంలో పేరు ఎన్నికలన్న మోటార్స్ అని వీటిని వాడడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని టారో మోటార్స్ ను వాడేవారికి ప్రతి మోటార్ కొనుగోలుపై 2 వారంటీ, 15 సం స్పేర్ పార్ట్స్ సప్లై, పర్ఫామెన్స్ గ్యారంటీ 48 గంటల సర్వీస్, వీటిని వాడిన ప్రతి పదిమందిలో 9 మంది ఈ పరికరాల నాణ్యత చాలా బాగున్నాయని అన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో కేశంపేట టారో డీలర్ బాలరాజ్. టారో కంపెనీ అసిస్టెంట్ సెల్స్ ఆఫీసర్ టి కిషోర్, సర్వీస్ ఇంజనీర్ జీ కృష్ణమోహన్, జి సతీష్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సీనియర్ మెకానాలకు సన్మానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, జగత్ రెడ్డి, దశరథం, ప్రకాష్ గౌడ్, అంజిరెడ్డి , చుక్క రాజు, కృష్ణయ్య, రాజు, బాలయ్య, సుధాకర్, వెంకట రాములు, పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే క్రీడల పై దృష్టి సారించాలి

**క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంఈఓ చంద్రశేఖర్**

**కేశంపేట అక్టోబర్ 9 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రంలో మండల స్థాయి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలను గురువారం మండల విద్యాధికారి చంద్రశేఖర్ మరియు సిఐ నరహరి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ నరహరి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యతో పాటు క్రీడల పై దృష్టి సారించి జిల్లా, రాష్ట్ర స్థాయి, నేషనల్ లెవల్ కు చేరుకోవాలని క్రీడల ద్వారా శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని ఆయన అన్నారు. ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలను కూడా అలవాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నికిత పాల్గొన్నారు, మరియు మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





కమిషనర్ శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న చెక్కాల లక్ష్మణ్

## మురుగు కాల్వ పనులు ప్రారంభించండి

**ఆమనగల్లు, అక్టోబరు09, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటి 15వార్డు ఉదయ్‌నగర్ కాలనీలో అంతర్గత మురుగుకాల్వ పనులకు నిధులు మంజూరైన పనులు ప్రారంభించడంలేదని ఆవార్డు మాజీ కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. పనులు చేపట్టేందుకు టెండర్ ప్రక్రియ పూర్తయ్యి ఏడాది గడుస్తున్న నేటికి కాంట్రాక్టర్ పనులు ప్రప్రారంభించడంలేదని ఆయన ఫిర్యాదు చేశారు. గురువారం కాలనీవాసులతో కలిసి మున్సిపాలిటి కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉదయ్‌నగర్ కాలనీలో వీధిలైట్ల సమస్య కూడా ఉత్పన్నమవుతుందని లక్ష్మణ్ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా కమిషనర్ స్పందించి చర్యలు తీసుకుంటామని సానుకూలంగా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పున్న వెంకటేశ్, పున్న పద్మ, సుగుణ, పార్వతి తదితరులు ఉన్నారు.

## ఆమనగల్లులో ఏసిపి బందోబస్తు పరిశీలన

**ఆమనగల్లు, అక్టోబరు10, ప్రభాతవార్త:** త్వరలో జరిగే జడ్పిటీసి, ఎంపిటీసిల ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని గురువారం ఏసిపి లక్ష్మినారాయణ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్రం వద్ద తీసుకునే భద్రత చర్యలను ఆయన స్థానిక పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఓ కుసుమ మాధురి, ఎస్సై వెంకటేశ్‌లతో భద్రత గురించి పలు అంశాలపై చర్చించారు. పోలీస్‌బందోబస్తు, వీడియోగ్రఫీ, ఎలక్షన్ ప్రక్రియ, హెల్ప్ డెస్కు వంటి ఏర్పాట్ల గురించి ఏసిపి అడిగి తెలుసు కున్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎన్నికల అధికారులను నియమించారు. ప్రక్రియ మొదలైంది. జడ్పిటీసి ఆర్వోగా శోభారాణి, ఎంపిటీసి ఆకుతోటపల్లి, పోలెపల్లి ఆర్వోగా చందులాల్, ఏఆర్వోగా అనంతరెడ్డి, మంగళపల్లి, మేడిగడ్డ, కోనాపూర్ పద్మ, ఏఆర్వోగా సరస్వతి నియమించినట్లు అసిస్టెంట్ జిల్లా ఎలక్షన్ అథారిటి, ఎంపిడిఓ కుసుమ మాధురి తెలిపారు.



ఎంపిడిఓ కుసుమ మాధురితో మాట్లాడుతున్న ఏసిపి

## గ్రామాల అభివృద్ధిని చూసే కాంగ్రెస్‌లో చేరికలు



**ఆమనగల్లు, అక్టోబరు09, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందిస్తున్న ప్రజాపాలన పట్ల ప్రజల్లో విశ్వాసం రోజురోజుకు రెట్టింపవుతుందని శెట్టిపల్లి గ్రామపంచాయతి తాజామాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం అన్నారు. గడిచిన రెండేళ్ళకాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాభివృద్ధికి విశేష కృషి చేసిందని ఆయన కొనియాడారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో గురువారం బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, అభిమానులు మాజీ సర్పంచ్ గోదాదేవిసత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న కృషిని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన వివరించారు. ఈమేరకు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సత్యం పార్టీలోకి చేర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, జంగయ్య, పోషయ్య, కుమార్, చుక్కాలయ్య, కోట్ల గోపి, దోనాదుల వెంకటయ్య, మహేశ్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల వాయిదాతో అభ్యర్థులకు నిరాశ!

**రంగారెడ్డి అర్బన్, అక్టోబర్9,ప్రభాతవార్తం:** స్థానికుల సంస్థల నిర్వహణపై ఉన్న ఉత్కంఠత కు తెరపడింది. హైకోర్టు నాలుగు వారాలపాటు వాయిదా వేయడంతో ఒక్కసారిగా అభ్యర్థులు నిరుత్సవానికి గురయ్యారు. రంగారెడ్డి జిల్లాలోని 21 జడ్పిటిసి స్థానాలకు అభ్యర్థులు సిద్ధం అయినప్పటికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో నామినేషన్ల వేయడానికి సిద్ధమయ్యారు. మొదటి రోజు నామినేషన్లు ఏమి రాకపోయినప్పటికీ జిల్లాలో మూడు విడుదలుగా ఎన్నికల జరుగుతాయని ఎన్నికల షెడ్యూల్ పొందిపర్చినప్పటికి మొదటిరోజు నామినేషన్లు నమోదు కనపటికి మొదటి విడుత ఈనెల 15 వరకు అవకాశం ఉండడంతో తమ జాతక బలాలు చూసుకొని వారు బారిలోకి దిగాలని అనుకున్న అభ్యర్థులకు కోర్ట్ స్టేతో రావడంతో ఒక్కసారిగా నిరుత్సాహానికి గురయ్యారు. మొదటి విడతలో 230 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని అనుకున్నప్పటికీ హైకోర్టు స్టే ఇవ్వడంతో ఒక్కసారిగా అభ్యర్థులు బిసి రిజర్వేషన్ తగ్గుతుందనే ఆందోళనలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ బి అమలు చేస్తామని చెప్పున్నప్పటికీ దీంతో బీసీల రిజర్వేషన్ తగ్గుతుందని ఆందోళన చెందుతున్నారు. పార్టీ పరంగా రిజర్వేషన్ ఇస్తామని చెబుతున్నప్పటికీ స్థానికంగా జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులు పోటీ చేస్తే తమకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బిసి రిజర్వేషన్ల పేరిట క్రాంగ్రెస్ డ్రామా

### బిజెపి మండల స్థానిక సంస్థల కన్వీనర్ కంచుకోట మహేష్

**కేశంపేట అక్టోబర్ 9 ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతూ సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతుందని భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల కన్వీనర్ కంచుకోట మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఓడిపోతామని ఈ పని లీగల్‌గా చెల్లుబాటు కాదని తెలిసి కూడా, ఇది రాజ్యాంగబద్ధంగా లేదని కోర్టులో చెల్లదని తెలిసి కూడా డ్రామా ఆడిన వైనం రాష్ట్ర ప్రభుత్వాన్ని తని గతంలో మహారాష్ట్రలో స్థానిక ఎన్నికలు జరిగిన తర్వాత హైకోర్టు ఎన్నికలు రద్దు చేసిన విషయం తెలిసిన కూడా బీసీ రిజర్వేషన్ల డ్రామాను రక్తి కట్టించిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని, తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్ని డ్రామాలు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే పరిస్థితి లేదన ఎన్నికలు గెలుస్తామనే ధీమా ఉంటే భారత రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్ల ప్రక్రియ జరిపే వాళ్ళన మహేష్ అన్నారు.

## 11న మేడ్చల్ ఐటిఐలో నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా

### - జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎం.రాధిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఈ నెల 11న మేడ్చల్ ఐటిఐ ప్రాంగణంలో ప్రాంగణంలో జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించటానికి జాబ్‌మేళా నిర్వహించటం జరుగుతుందని, ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి ఎం.రాధిక పేర్కొన్నారు. శనివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్‌మేళా మేడ్చల్ ఐటిఐలో నిర్వహించటం జరుగుతుందన్నారు. రిలయన్స్ జియో కంపెనీలో ఫైబర్ ఇంజనీర్ ట్రైనీస్, జియో ఫైబర్ అసోసియేట్ పోస్టులు ఉన్నట్లు వీటికి విద్యార్హత ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ ఉండవచ్చన్నారు. వేతనం రూ.15వేలు, నూ.20వేలు ఉంటుందన్నారు. అర్హత ఉండి ఆసక్తి ఉన్న వారు ఈ జాబ్‌మేళాలో పాల్గొనాలని ఆమె సూచించారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

**దుద్యాల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఎంట్ల మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు కొడంగంటి మాణిక్యప్ప, కోట్ల శ్రీశైలం గౌడ్, పెద్ద బొయిని నారాయణ, చాకలి మొగులయ్య. కరీం చెన్నప్ప, కొండ సైదప్ప, మద్దూర్ అనంతప్ప, పాలమూరు సైదప్పలు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ తిరుపతి రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొడంగల్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, హస్నాబాద్ గ్రామ అధ్యక్షుడు తూర్పు భీములు తదితరులు ఉన్నారు.

# చిన్న పరిశ్రమలతో యువతకు ఉపాధి

### - ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి
### - రావల్‌కోల్‌లో బాలానగర్ ఇంజనీరింగ్ క్లస్టర్ అడ్మినిస్ట్రేషన్ భవనానికి ప్రారంభోత్సవం

**మేడ్చల్, అక్టోబర్ 9. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలం పరిధి ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో గీతానగర్, నవజీవన్‌నగర్ మైక్రో ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించబడిన బాలానగర్ ఇంజినీరింగ్ క్లస్టర్ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిలు ప్రారంభించారు.

కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ చిన్న పరిశ్రమల అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. పరిశ్రమలే ప్రాంత ఆర్థికాభివృద్ధికి ప్రధాన బలమని పేర్కొన్నారు. 44 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఇంజనీరింగ్ క్లస్టర్ అనేక పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్‌లో వేలమంది యువతకు ఉపాధి మార్గాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ (ఎంఎస్ఎంఈ) రంగం దేశ ఆర్థిక ప్రగతికి మూలాధారం అని అన్నారు. ఇలాంటి ప్రాజెక్టులు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని, ఉపాధి సృష్టి,



బాలానగర్ ఇంజినీరింగ్ క్లస్టర్ అడ్మినిస్ట్రేషన్ భవనాన్ని ప్రారంభించిన మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు

నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా గీతానగర్ క్లస్టర్ ప్రాజెక్టు ఒక ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి ప్రాజెక్టులు తెలంగాణ పరిశ్రమల రంగాన్ని మరింత శక్తివంతం చేస్తాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ జేడీ శివ శేషగిరి రావు, గోపాల్, కమిటీ అధ్యక్షులు శ్రీ ఉపేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ రావు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మండల బీజేపీ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ మహేందర్, నాయకులు విక్రం రెడ్డి, మామిండ్ల వెంకటేష్, సుదర్శన్, భరత్ రెడ్డి, మోహన్ రెడ్డి, పెట్ల సాయిలు, సత్యనారాయణ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు




అనురాగ్ యూనివర్శిటీలో జరిగిన ఇంజనీర్స్ డే వేడుకలకు హాజరైన రైల్వే మాజీ చీఫ్ ఇంజనీర్ సాయి బాబా

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 9, ప్రభాత వార్త:** ఇంజనీరింగ్ విద్యార్థులు సమాజ ప్రగతికి అవసరమైన కొత్త సాంకేతికను ఆవిష్కరించాలని రైల్వే మాజీ చీఫ్ ఇంజనీర్ శ్రీ సాయి బాబా ఆంకాళ అన్నారు. పోచారం మున్సిపల్ వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్శిటీలో గురువారం ఇంజనీర్స్ డే వేడుకలు జరిగాయి భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే మాజీ చీఫ్ ఇంజనీర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యతతో కూడిన విద్యను అభ్యసించాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బిల్డథాన్ 2025 మోడల్ ప్రదర్శనను సందర్శించారు. ఈ మోడల్ ప్రదర్శనలో వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు దాదాపు 40కి పైగా మోడల్స్‌ను ప్రదర్శించారు. మోడల్స్ ప్రదర్శనలో విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజీఎస్, ఐసీఎస్ విద్యార్థుల చాప్టర్లను సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్‌లు ముత్తారెడ్డి, విజయ్‌కుమార్, విష్ణుమూర్తి, నారాయణ రెడ్డి, సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి పల్లవిబద్రీ, కార్యక్రమ కన్వీనర్లు, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జన జాగృతి సొసైటీ సభ్యులు

## విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై చైతన్యం

### జనజాగృతి సొసైటీ అధ్యక్షులు

**కొత్తూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో జన జాగృతి సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన జాగృతి సొసైటీ అధ్యక్షుడు మామిడి భీమ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఏవి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత మరియు వ్యక్తిగత శుభ్రతపై చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. నిపుణులు విద్యార్థులకు శుభ్రత పాటించే పద్ధతులు, ప్రాథమిక చికిత్సా విధానాలు, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మామిడి భీమ్ రెడ్డి తన తల్లి రాధమ్మ స్మారకఅర్థంగా విద్యార్థులకు సానిటరీ ప్యాడ్లు పంపిణీ చేశారు. దీంతోపాటు ప్రతి నెలా ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు జనజాగృతి సొసైటీ తరపున నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా స్పందించారు.

## కాంగ్రెస్ ఎస్‌టి సెల్ అధ్యక్షుడికి బిఆర్ఎస్ తీర్థం

### -తాండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసిఆర్‌దే
### -ప్రజాసంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం
### -మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం, అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని, తాండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత మాజీ సిఎం కేసీఆర్‌కే దక్కుతుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సమక్షంలో ఈశ్వర్, సురేష్ అధ్వర్యంలో ఎర్రగడ్డ తాండాకు చెందిన మండల కాంగ్రెస్ ఎస్‌టి సెల్ అధ్యక్షులు నారాయణ, కార్యకర్తలు శంకర్, గోపాల్ చవాన్, మోహన్‌సింగ్, జగన్, లక్ష్మన్, రాము తదిత రులకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్‌లోనే హయంలోనే గ్రామాలు అభి వృద్ధి చెందాయని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు సముచిత స్థానం కల్పించింది బిఆర్ఎస్సె నని గుర్తుచేశారు. ప్రజాసంక్షేమం కోసం పలు సంక్షేమ పథ కాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేసిన ఘనత మాజీ సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. రాబోయే ఎన్ని



బిఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కలలో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలలో విజయదుందుబి మోగించడం ఖాయమని స్పష్టంచేశారు. గాజీపూర్ గ్రామానికి చెందిన మాజీ డిఎల్‌డిఏ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి భార్య మాణెమ్మ, తట్టెపల్లి మాజీ సర్పంచ్ పార్వతమ్మ ఇటీవల మృతిచెందడంతో రోహిత రెడ్డి వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్, మన్‌సాన్‌పల్లి రవినాయక్, మాజీ డైరెక్టర్ ముస్తాఫా, మధుసుధన్‌రెడ్డి, తట్టెపల్లి సొసైటి వైస్ చైర్మెన్ అంజయ్య, యువనాయకులు చిట్టెపు శ్రీకాంత్‌రెడ్డి, జైరాం నాయక్, గోవర్ధన్,వెంకటేశం, రాజ్‌కుమార్ నాయకులు చిట్టపల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



కాన్షీరామ్‌కు నివాళులు అర్పించిన బీఎస్‌పీ నేతలు

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి కాన్షీరామ్

**తాండూరు, అక్టోబరు 09, ప్రభాతవార్త :** సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజల ఆశాజ్యోతి బీఎస్‌పీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ అని పార్టీ ఇన్చార్జ్ చంద్రశేఖర్ ముదిరాజ్ కొనియాడారు. కాన్షీరామ్ 19వ వర్ధంతి సందర్భంగా గురువారం తాండూరు పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ డీఆర్‌డీవోలో తన ఉద్యోగాన్ని పణంగా పెట్టి సమా జంలో అసమానతలను తొలగించేందుకు నడుం బిగించిన మహాను భావుడని అన్నారు. తనకు నిశ్చయించిన వివాహాన్ని నిరాకరించి బంధుప్రీతికి దూరంగా ఉంటానని ప్రకటించిన గొప్ప వ్యక్తి అని అభి వర్ణించారు. ఉత్తరప్రదేశ్‌లో నెలకొన్న అనేక సమస్యలపై ఉద్య మించిన కాన్షీరామ్ 1984లో బీఎస్‌పీ స్థాపించారని గుర్తు చేశారు. అప్పటి వరకు వార్డు మెంబర్ కూడా గెలవని వారిని కూడా అది. కారంలో కూర్చోబెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. వెనక బడిన వారికి, పారిశుద్ధ్య కార్మికులకు, చేతివృత్తుల వారికీ ఎమ్మెల్యే టిక్కెట్లు ఇప్పించి గెలిపించి మంత్రులుగా చేసిన కాన్షీరామ్ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. తొలిసారి గెలుపొంది అసెంబ్లీకి నెత్తిపై మూటలతో వచ్చిన ఎమ్మెల్యేల వాలకం చూసి సెక్యూరిటీ అడ్డుకున్నారని, తమ గుర్తింపు పత్రాలను చూపిన తర్వాత వారికి ప్రవేశం లభించిందని గుర్తు చేశారు. బీసీలు ఉద్యోగ, విద్యారంగాలే కాకుండా రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని పోరాడిన యోధుడని అన్నారు. తెలంగాణ, ఏపీ, యూపీలో బీఎస్‌పీని అధి కారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో నేతలు నరేందర్, జగన్ ముదిరాజ్, ప్రవీణ్, అంజాద్‌ఆలీ, నవీన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్‌ల స్వీకరణ కేంద్రాల్లో ముమ్మర తనిఖీలు



ఎన్నికల ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

**కొడంగల్,అక్టోబరు 9 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొడంగల్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నామినేషన్‌ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గురువారం నుంచి నామినేషనల్‌ల స్వీకరణ కార్యక్రమంలో కొనసాగనుండడంతో ఎంపీడీఓ ఉష్రశ్రీ అధ్వర్యంలో అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు.జడ్పీటీసీ నామినేషన్‌ల స్వీకరణకు సంబంధించి ఎన్నికల అధికారిగా మిషన్ భగీరథ డీఈ శశాంక్ ,ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్‌ల స్వీకరణ అధికారులుగా వెటర్నరీ ఏడీ నోవా,ఇరిగేషన్ డీఈ కిరణ్,వ్యవసాయ శాఖ ఏడీఓ శంకర రాథోడ్‌లను నియమించారు.ఈ క్రమంలో నామినేషన్‌ల స్వీకరణకు ఏర్పాట్లు చేయగా ఎన్నికలపై కోర్టు స్టే ఇవ్వడంతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను రద్దు చేశారు.

## మొదటి రోజు 8 నామినేషన్లు

**రంగా జిల్లా అర్బన్, అక్టోబరు9 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలలో మొదటి విడత మొదటి రోజు ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి. అధికార పార్టీ కాంగ్రెస్ ఆరు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా రెండు నామినేషన్ దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం కోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు నాలుగు వారాలపాటు వాయిదా పడ్డాయి. మొదటి రోజు జిల్లా పరిషత్ సభ్యులుగా నామినేషన్లు నమోదు కానప్పటికీ మండల పరిషత్ అభ్యర్థులుగా 8 మంది తన నామినేషన్లని దాఖలు చేశారు. జిల్లాలో 21 జిల్లా పరిషత్ సభ్యులు ఉన్నప్పటికీ మధ్య విడుదల ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.జిల్లాలో 8తమ నామినేషన్లని దాఖలు చేసినట్లు వారు తెలిపారు.

## పంచాయతీ ఎన్నికలకు నామినేషన్లు నిల్

### అసిస్టెంట్ ఎలక్షన్ అధారిటి సంధ్య

**మొయినాబాద్, అక్టోబరు 09, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదలచేయగా, మొదటి రోజు నామినేషన్‌ల కోసం మొయినాబాద్ మండల ఎంపీడివో, అసిస్టెంట్ ఎలక్షన్ అతారిటి సంధ్య, క్యాండేట్‌ల నామినేషన్‌ల కోసం ఎంపీడివో కార్యాలయంలో మూడు సెక్టర్లు, ముగ్గురు ఆర్వోలు, ఎల్ప్‌డెస్క్‌లను ఏర్పాటుచేశారు, ఉదయం 10:30 గంటల సమయంలో నామినేషన్‌దాఖాలు చేసెందుకు ప్రారంబించి, సాయంత్రం 5 గంటల వరకు ఏ ఒక్కరు నామినేషన్ రాలేదు, జెడ్పిటీసి, ఎంపీటీసి, ల నామినేషన్లు శనివారం సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉందన్నారు, పోటి చేయడానికి ఇస్తున్నటువంటి నామినేషన్ సెట్లను 30 మంది వరకు తీసుకెల్లారని, మొదటి రోజు నామినేషన్లు రాలేదని పత్రికాప్రకటనచేశారు, స్దానిక ఎన్నికలకు మొదటి రోజు జీరో నామినేషన్లు వచ్చాయని వెల్లడించారు,



నామినేషన్ కేంద్రం వద్ద అధికారులు

## దుద్యాల్‌లో ..

**దుద్యాల్, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నామినేష న్ల స్వీకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అందుకు సంబంధించిన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీవో మహేశ్ కుమార్, ఎస్సై యాదగిరి, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



వంశీకృష్ణ ధృవపత్రం అందుకుంటున్న దృశ్యం

## ఇంజనీరింగ్ విభాగాధిపతి వంశీకృష్ణకు అభినందన

**ఘట్‌కేసర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.వంశీకృష్ణ నర్చరింగ్ ఫ్యూచర్ లీడర్షిప్ ప్రోగ్రామ్ (ఎన్ఎఫ్ఎల్పి)ని పూర్తి చేశారు. మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జమ్మూ ఐఐఎం ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో వంశీకృష్ణ పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు నివాస శిక్షణా కార్యక్రమం రూపొందించిన ఈప్రోగ్రామ్‌లో స్ట్రాటజిక్ ఫోర్‌సైట్, లీడర్షిప్ ఇన్నోవేషన్, రిజిలియెన్స్ బిల్డింగ్ అంశాలపై దృష్టి సారించారు. విద్యానాయకులకు మార్పును ధైర్యంగా, సృజనాత్మకంగా ఎదుర్కొనే నైపుణ్యాన్ని పెంపొందిస్తుందని వారు తెలిపారు. కేపీఆర్ఐటీ అధ్యాపకులు వంశీకృష్ణను ఈసందర్భంగా అభినందిస్తూ జమ్మూ ఐఐఎం జాతీయస్థాయి సంస్థలతో అధ్యాపకులు భాగస్వామ్యం చేయాలని ప్రోత్సహిస్తుందని తెలిపారు.